ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూన్ నెల 8-వ తేదీ, ఆదివారము

తల్లిపిలుపు

శ్రీ పేరుమళ్ల కామేశ్వరరావు

వీరరాజు అప్పుడే నెలజీతం అందుకున్నాడు. అయిదు రూపాయల కాగితాలు అరు మాత్రమే! విడి విడిలాడుతూ చేతికి తగులుతూవుండగా కాసు బరువుగిరివట్లు కనబడింది. "ఇదీ మొదటి ఫలితం! మొదటి ఫలితాన్ని దేవుడికి సమర్పించాలంటారు! కాని యీ కీహమే దేవుడిది! ఈ ఆత్మే దేవుడిది! ఈ జీవితమే దేవుడిది! ఇక పేరఅర్పించడానికి దేవుడి! తుళ్ళ్యుడు సృష్టించిన పుష్పాలు మళ్ళీ తుళ్ళ్యుడికి అర్పించి పుణ్యం! అంతా తుళ్ళ్యార్పణమే!" అంటూ యువకభావాలతో తర్కించి తేల్చేశాడు. "ఇది తీసుకు పోయి అయనమ్మచేతిలో పెట్టాలి! అప్పుడు నిజమైన ఆనందం!" అనుకొన్నాడు, అతని రివ్వున ఇంటికి వెళ్లేడు. "నాయనమ్మా!" అంటూ తెలుపుతేబేడు.

మూలుగుతూ మంచంమీంచి లేచి కుచ్చింది అవ్వ. తలుపుతీసింది.

మనుమడు రొదుట నిల్చున్నాడు. ఇరవైయేళ్ళవాడు ఉద్యోగ జీవితంలో ఉన్నాడు, ఖద్దరుపంచ, ఖద్దరుచొక్కా, ఖద్దరుకోటు, ఖద్దరు తలపాగా, ఖద్దరు జేబురుమాలు!

"నాతుడవమ్మాయి!"

"ఏమిరా నాయనా!"

"ఇదిగో నీకే!"

"ఏమిటిరా అది!"

"కెయ్యి పట్టిఅంటూంటే!" అని అమెచెయ్యి అందిపుచ్చుకున, చేతిలో అరుపట్లూ పెట్టేడు.

"ఏమిటిరా ఇది!"

"ఈ రోజు ఒక పూట కాకి ఖర్చు కాదుపే!"

"ఆయ్యో నా గుమం యీజ్జా! అ మూటే మరిచిపోతుందురా! నా తెలివి తగలడ! మూలుగుతూ మంచంమీద పడుంటే కాలం ఉన్నదీ పోయిందీ కూడ తెలియదురా మాసు! ప్రపంచమేమో ఉండిదురకదా! నాగా నేవుంది ఈ కాగితాలేమిటిరా!"

"అబ్బ! నాతీరమే!"

నాలుగవమ్మకి స్పురణకి వచ్చింది. అళ్ళార్యాపంచాలతో కొంతసేపు సోదు మాతపడింది..." ఈ రోజు కోపమే కథా ఇంతక్రమపడ్డాను! ఎంత క్రమపడ్డాను! ఎంత క్రమపడ్డాను, తలుతుతుటూంటే నుంచే బద్దలవుతుంది. పడరానిపాట్లుపడ్డాను! పట్టరానికాళ్లు పట్టేను! తినరానిమాట్లు తిన్నాను. ఈ పసిగుడ్డుని నా పెడకి కట్టి పోయేను, నేను కాళ్ళుతమన్నట్టు! ఎన్ని ఇబ్బందులు పడ్డానో! ఎన్ని ఇబ్బందులు పడ్డానో! కనపడి పెంచిన ఫలితం ఇన్నాళ్లకి కళ్లబడింది...బి.ఎ. పరీక్ష పదువు చెప్పించేటప్పటికి! నా కాతలు తిగిపచ్చేరు! పాపం విడ్డుడు ఎంతో క్రమపడి కాలూకా కచ్చేలీలో గుమాస్తాపని సంపాదించేడు! దేని కతే చెప్పుకోవాలి కాదూమరి!"

వీరరాజు పుట్టిన ఏడాది లోపలే కతించిన తన కొడుకు, కోడలు ఆమెకు జ్ఞాపకానికి వచ్చేరు. "వాడు ఉంటే ఎంత ఆనందం చేసేవాడో! కొడుకు సంపాదనచూసి ఎంత మురిసిపోయేదో అది! నేనెంత అదృష్టవంతురాలిని ఉంటేదానినో! నాకాతి ఇట్లాగుంది! అనుకొంటూ ఆమె కన్నీళ్లకార్చింది.

ఆమె కన్నీళ్లుచూడగా వీరరాజు కళ్లు చెమ్మగిలేయి. అతనికి నాయనమ్మ అయినా, తల్లిఅయినా, తండ్రి అయినా ఆమే. ఆమె అతనికి అన్ని, సమస్తమూన్నూ." ఆమె సంతోషమే అన్నాడు వేణు.

"ఇంతవరకు చెప్పకుండా దాచేవా, దొరగ?" అని రెండో స్నేహితుడైన కోదండం సంతోషాన్ని వెలిబుచ్చేడు.

"నువ్వేమంటావు?" అన్నాడు వేణు.

"ఏ నువ్వనమన్నావు?" అన్నాడు వీరరాజు.

"మీ ఒప్పందం కోసమే చూస్తున్నా రాయన!"

"కట్నం కానుకలు ఇచ్చే మాటుంటే ఇంతకంటె మంచి సంబంధంకోసం చూసుకోమని చెప్పు."

"ఎవరికైనా సరి అతను కట్నం ఇస్తాడుట!"

"అందుచేతే ఇంతకంటే మంచి సంబంధం చూసుకోమను!"

"సరి! పెళ్లికొడుకు ఊరికి రాజేమో అని కట్నం ఎత్తుమీద ఉన్నాడు, కాని ఊరికి దొరుకుతానంటే ఎంత పెద్దిహాడైనా పోగొట్టుకుంటాడా? సరే! ఏమంటావుళ్లో?"

"చెప్పవలసిందంతా చెప్పేను కదా?"

"ఇవాళే జాబురాసి పంపేస్తాను" అన్నాడు వేణు.

"అయితే మాకు త్వరలోనే పప్పన్నాలు తినుటకా యన్నమాటే!" అని పకాలున నవ్వేడు కోదండం.

ఆ తర్వాతే వారు వార్తాపత్రికలలో పదివిన రాజకీయాలు స్థానిక రాజకీయాలను గురించి చర్చించుకొన్నారు. చీకటిపడుతూండగా వెనక్కి మళ్లేరు.

దేశమంతా రాజకీయ సంక్షోభంగా ఉంది. అగ్రనాయకులకు, ప్రభుత్వం వారికి అభిప్రాయాలు పొసగలేదు. గాంధీమహాత్ముడు సత్యాగ్రహానికి పూనుకొనక తప్పదన్నాడు. ఎక్కడ చూసినా రాజకీయ చర్చలే! సభలే! ఊరేగింపులే! పత్రికలలో ఎక్కడ చూసినా దేశభక్తుల అభిప్రాయాలే, వ్యాసాలే, రచనలే! ఎవరినోట విన్నా దేశభక్తి మాటలే! పాటలే అక్కడక్కడ సత్యాగ్రహశిబిరాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్త్రీలు సూడా చేరుతున్నారు.

గాంధీమహాత్ముడు అంతరంగిక మిత్రులతో సంప్రదించేడు. దేశమంతా ఫలానా రోజు నుంచి సత్యాగ్రహం జరపవలసిందని ఆదేశించేడు. వెంటనే ప్రభుత్వంవారు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనాలు జరిపినవారికి, శిక్షవేస్తామని ప్రకటించేరు. దేశక్షేమం కోసమని చేతుపెట్టి పెద్ద నాయకులను తక్షణం జైలులో పడవేశారు. ఉపన్యాసకులను ఉపన్యాస వేదికలమీదనే అరెస్టు చేశారు. విదేశ వస్త్రాలను బహిష్కరించమని దుకాణాల దగ్గిరను, తాగుడు మానవలసిందని కల్లుపాకల దగ్గిరను, పికెటింగ్ చేసినవాళ్లని పట్టుకొని జైళ్లలో పెట్టారు. సత్యాగ్రహం పైనికులు ఒక జట్టు తర్వాత మరొక జట్టుగా వెళ్ళి అరెస్టు అవుతున్నారు. కొందరు ఉపన్యాసకులు చేసే అమ్ముతూండగా ప్రభుత్వంవారు పట్టుకొని ఖైదుచేశారు. ఈ మోస్తరుగా నానా అల్లకల్లోలంగాను ఉంది.

పోలీసు మైదానందగ్గిర మిలిటరి సైనికులు గుడారాలు వేసుకొన్నారు. వారికి అనుమానమని తోచిన పెద్దమనుష్యుల ఇళ్లను శోధిస్తున్నారు. ఆరెస్టు చేసినవారిని అరెస్టుచేస్తున్నారు, బెదిరించినవారిని అరెస్టుచేస్తున్నారు. పొద్దుటి పూట ఒకమూరు, సాయంత్రం పూట ఒకమూరు వీధులవంట పెరేడ్ చేస్తున్నారు. వారు నడచే వీధులలో జనం నడవడానికి హడిలిపోతున్నారు. ఖద్దరుకట్టుకొన్న ప్రతివాడిని చావకొట్టమని సైన్యాధికారి ఆజ్ఞ ఉత్తరువు ఊరిలో ఘరానా మనుష్యులెవరూ తలకాయలు ఇవతలపెట్టడం లేదు.

నాయనమ్మకి జబ్బు ముమ్మరంగా ఉంది. వీరరాజు ఆసుపత్రికి నిత్యం వెళ్లి మందు తెచ్చిపోస్తున్నాడు. ఇంటిలో చాకిరీ అంతా చేస్తున్నాడు. బయటిపనీ చూసుకొంటున్నాడు.

ఆ రోజు రాత్రి ఇంటిపనులన్నీ ముగించుకొని విశ్రాంతి కోరుతూన్న కిరీటాన్ని పక్కమీదికి చేర్చేడు, కట్టిపాటంతటవే మూతలుపడ్డాయి. తనకు పనితనంలోనే, పేరైన తల్లిదర్శనమిచ్చింది. అతని తలను మృదువుగా నిమిడింది. అతని క్రిష్ణాభక్తులకు వర్తనకు తాను ఎంతో సంతోషిస్తున్నాను, అంది. నీవు ప్రఖ్యాత పురుషుడవనగాక అని ఆశీర్వదించింది.

వీరరాజుకి తలాలుపు మెలకువ వచ్చింది. తల్లిరూపం అటు ఇటుచూశాడు. ఎక్కడాలేదు. ఆమె దర్శనానికి ఎంతో ఆనందపడ్డాడు. ఆ కలను గురించే ఎంతసేపైనా ధ్యానించుకొన్నాడు.

పట్టణంలోపత్యాగ్రహం ఎక్కడా లేకుండ నాశనంచేసి పారవేశారని పైనికాధికారి గర్వపడుతున్నాడు. పైనికులు నిత్యం ఎప్పటిలాగే పెరేడ్ చేస్తున్నారు. మిలిటరిబస్సులు గస్తీ తిరుగుతున్నాయి.

ఆరోజు ఆదివారం, వీరరాజు ఇంటికి పొద్దుటిపూటవచ్చి హితులువచ్చేరు. దేశంలోని, పట్టణంలోని రాజకీయపు గల్లంతులను గురించి మాట్లాడుకున్నారు. వీరరాజు పెళ్లి మాటలు వచ్చేయి.

"ఇప్పుడుకాదు!" అన్నాడు వీరరాజు.

"మరయితే ఎప్పుడు?" అని అడిగేడు వేణు.

"చెప్తానుగా!" అన్నాడు వీరరాజు.

"ఎందుకూ! ఆయనకే వచ్చి కనుక్కుంటాడులే!" అన్నాడు వేణు.

"నాకో చిన్నసాయం చెపిపెట్టాలోయ్, మీరు!" అన్నాడు వీరరాజు.

"ఏమిటి?" అని ఇద్దరు స్నేహితులూ చూశారు.

"ఇలు విడిచిపెట్టి వెళ్ళవలసిన పరిస్థితుంది!".

మళ్ళీ ఎప్పుడు వస్తావు?" అని ప్రశ్నించేడు వేణు.

"త్వరలోనే రావచ్చు! అప్పటిదాకా నా స్థానం మీరు సుపరిదాన్ని కనిపెట్టుండాలి! ఈరోజు సాయంత్రంనుంచే!!"

"అలాగే!" అన్నారు. మిత్రులు.

ముగ్గురూ కలిసి కొద్దిసేపు సందులలోను, గొందులలోను తిరిగి వచ్చేరు.

సాయంత్రమవుతూంది. వీరరాజు యింటిపనులు ముగించుకొని వెళ్లడానికి తొందర పడుతున్నాడు. మిలిటరి బస్సులు తిరిగివేళ్లవుతూందనికోడ్లన్నీ ఖాళీ అవుతున్నాయి.

వీరరాజు ఖద్దరుదిరీసు వేసుకొని ఖద్దరుటోపీ పెట్టుకొన్నాడు. త్రివర్ణ జాతీయపతాకం బుజాన్ని వేసుకొన్నాడు. మగతలోఉన్న నాయనమ్మ పాదాలను ముట్టుకొనినమస్కరించేడు. పెద్దలు దగ్గరగా వేశాడు. దేశభక్తి పాటలను పాడుకుంటూ రహదారిని వెళుతున్నాడు. ప్రజలంతా ఇది కలా నిజమా అనుకొంటూ కిటికీలలోంచి, తలుపుచాటునుంచి, గోడలెక్కి, గొందులెక్కి చూస్తున్నారు. మిలిటరి బస్సు వచ్చి అతన్ని ఎత్తుకుపోడం కోసం ఆసక్తిగా చూస్తున్నారు.

అతనుకొంచెంసేపుఊరుకొన్నాడు. భాయిలాగా ఉన్న నాయనమ్మ జ్ఞాపకానికి వచ్చింది. కళ్లు చెమ్మగిలేయి. కాళ్లు తడబడ్డాయి. దిక్కులేని ఆమె కోసం రివ్వున తిరిగిపోదాం అనిపించింది. కాని "పైలు సంచి తిరిగి వచ్చేశే పునర్దర్శనం!"అని గంభీరంగా ముందడుగు వేశాడు. పోలీసు మైదానం పరిహద్దులలో నున్నాడు.

సైన్యాధికారి నిల్చుని పదిమంది పైనికులతో ఏదో వివాహం గురించి చర్చిస్తున్నాడు.

వీరరాజు మైదానంమధ్య నిల్చున్నాడు. అతనిభుజంమీద స్వాతంత్ర్య పుజండాకొమ్ముపిరుచుకొని స్వేచ్ఛగా ఎగురుతూంది.

దేవ! మాకొద్దీ తెల్ల దొరతనము

బాబు! మాకొద్దీ తెల్ల దొరతనము

అన్నపాట మేఘ ధ్వనిలాగు వినవచ్చింది.

సైన్యాధికారి విస్తుపోయిచూశాడు. కనీకనబడగానే "కాల్చండి!" అని గర్జించేడు.

పది తుపాకులు ఒక్కసారే ఘాం అని పేలేయి. ఊరంతా దద్దరిల్లిపోయింది. దిక్కులు మారుమోగేయి.

ప్రజలకు ఆ ధ్వని అర్థం అప్పుడే తెలిసిపోయింది. ఆ వీరాగ్రేసరుణ్ణి తలుచుకొని ఆశ్చర్యపోనివారు లేరు. పోలీసు మైదానాన్ని ఎలాగు చేరుకొన్నాడు అన్నదే వారికి పెద్దసమస్య అయిపోయింది. అతనికోసం కంటతడి పెట్టనివారు లేరు.

కాలానుసరణంగా దేశానికి విముక్తి ప్రాప్తించింది. అతనిరక్తంతో పవిత్రమైన ప్రదేశం ప్రజలకు యాత్రాస్థలమయింది. అతను పేలకొరికివచోట వీర విగ్రహం చాలా విరుచుకొని శాశ్వతంగా నిలబడింది. అతని భుజంమీద జండాను చూసి పుబ్బులు అలంకరించుకొంటున్నాయి. సుందు దెబ్బలు తిన్న ఆ యువక హృదయాన్ని పూలు మూలికలు నిమురుతున్నాయి. ఆ విగ్రహాన్ని పోలిన గాలులు స్వేచ్ఛా సందేశాన్ని దిక్కుల కావలకు తీసుకుపోతున్నాయి. ఆ వీర వరుడు దైవత్వాన్ని తేరుకొన్నాడు.

మన రాష్ట్రంలో గృహనిర్మాణ సమస్య

శ్రీ డి. సంజీవయ్య

మద్రాసు ప్రభుత్వ గృహనిర్మాణశాఖ మంత్రి

ఆహారము, బట్ట తరువాత గృహసమస్య ఎక్కువ ప్రాధాన్యాన్ని వహిస్తుంది. గృహసదుపాయము లేనిదే నాగరిక జీవనమనునది యుండదు. ఒక జాతి కున్నటువంటి గృహసదుపాయములపై ఆ జాతి ఆరోగ్యము జీవిత ప్రమాణము ఆధారపడి ఉంటవి. నగరాలలోను, పెద్దపెద్ద మునిసిపాలిటీలలోను జీవించే జనులు ఆరోగ్యమనుఅప్రతిభేదములో ఉన్న ఆరోగ్యవంతులై, అభివృద్ధి పద్ధతులపైకి కట్టబడిన గృహాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో గృహనిర్మాణము ఒక పెద్ద సమస్యగా ఉంది ప్రభుత్వానికి తోడుగా, స్థానికసంస్థలు, కార్మికసంఘములు, పెట్టుబడిదారులు వారికి శక్తికొలది యీ సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించాలి. యుద్ధానంతరం ప్రతిదేశంలోనూ గృహముల కొరత ఒక పెద్ద సమస్యగా పరిణమించింది. ఈ కొరత పెద్దపెద్ద నగరాలలో ఎక్కువగా ఉంది మద్రాసు నగరంలో చాలాంత తీవ్రంగా. యీ కొరత యేర్పడింది. గడచిన రెండు శతాబ్దాలలో జనసంఖ్య అమితంగా పెరిగింది. జనసంఖ్యతోపాటు గృహాల సంఖ్య పెరుగలేదు. ముఖ్యంగా తక్కువ తరగతి, మధ్యతరగతికి చెందినవారికి ఉపయోగపడే గృహాలసంఖ్య, పేద ప్రజలకుపయోగపడే గృహాలసంఖ్య పెరగలేదు. పల్లెప్రాంతాల్లో యీ కొరత ఇంత తీవ్రరూపము దాల్చలేదు కాని అభివృద్ధిలోలేని గృహవసతి పరిశీలించిన యెడల వారికైనను ప్రస్తుతముండు గృహాలు కనీస వసతులను కలిగి యుండలేదని విశదమగుచున్నది. ఈ కొరత తీర్చడానికి పెట్టుబడిదారులు ఎక్కువ లాభం వచ్చేపనులపై వారి ధనాన్ని వినియోగిస్తారు. ఇతర జ్ఞాతాలలో పెట్టుబడిపై వచ్చునంత లాభం, గృహనిర్మాణంలో రాకపోవచ్చు. అందుచేతనే ధనికులు దీనిపై అంతశ్రద్ధ తీసుకొనకుండావున్నారు. యుద్ధకాలంలో యీ పరిస్థితి మరీ శోచనీయంగా పరిణమించింది. యుద్ధానంతరం కూడా యీ పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఇందుకు అనేకకారణాలున్నవి. ఇండ్ల స్థలాలకు ధరలు విపరీతంగా పెరగడం, ఇండ్లు కట్టుటకు కావలసిన సిమెంటు, ఇనుము, ఉక్కు, కలప మొదలైన వస్తువులు విరివిగాను చౌకగాను దొరకకపోవడం, పనివారికొరత యిన్నిటికి తోడుగా పెట్టుబడికి పరిణామాలాభం రానిదానివల్లను గృహముల సంఖ్యకు గృహములు కావలసినవారి సంఖ్యకు చాలా తేడాయున్నది. ఇంత తీవ్రరూపం దాల్చిన యీ గృహసమస్యను బాగా గుర్తెరిగి ప్రభుత్వం ఇండ్లఅద్దెల కంట్రోలు కాపవాన్ని అమలు జరిపింది. కాపశాలవల్ల యిండ్లకొరత పూర్తిగా తీర్చడానికి పాద్యంగాదు. కావలసినన్ని గృహాలను నిర్మించడంతోనే యీ సమస్య పరిష్కారం కావలసియున్నది. ఇట్టిపరిష్కారానికి కొన్నిచిక్కులున్నవి. ప్రభుత్వం ఈ సమస్యాపరిష్కారమువకు పిలైనంత సహాయం యొప్పకున్ను చేయుచునే యున్నది.

2. ప్రజలలో పలువిధములైనవర్గాలు గలవు. ధనికవర్గానికి చెందినవారు చాలస్వల్పము. అట్టివారికి ప్రభుత్వ సహాయమక్కరలేకయే వారికి కావలసినన్ని గృహాలను అన్నివసతులు కలిగియుండునట్లు కట్టకట్టవచ్చును. మన రాష్ట్రమందలి ప్రజలలో మూడు వంతులు పేద తరగతికి చెందినవారున్నారు. అట్టివారికి తమంతట గృహవసతి యేర్పరుచుకొనుటకు వీలులేదు. ఇదేగాక యీ తరగతిలోనే మరీ చైతన్యహీనంగా ఉండువారు చాల మందిగలరు. అట్టి అవాధులకు, భిక్షాటనచే జీవించువీదలకు గృహవసతులు ఏర్పాటుచేయు విషయంలో స్థానిక సంస్థలు శ్రద్ధతీసుకోవాలి. ఉదారులైన ధనికులనుండి విరాళాలు విరివిగా సేకరించి యీ వసతులను కల్పించాలి. దీనికితోడు ప్రభుత్వంగూడా ధనసహాయాన్ని కలుగజేయుచున్నది. ఇక మధ్యతరగతికి చెందినవారికి గృహవసతి యేర్పాటుచేయుటే కష్టతరమైన సమస్య. వారిదగ్గర యిల్లుకట్టుటకగు ధనమంతయూ ఒకేసారి ఉండుటకు వీలుండదు. అట్టి ధనాన్ని వారికి అప్పురూపంగా యిచ్చి, స్వల్ప వడ్డీలతో దీర్ఘకాల వాయిదాలలో కనూలు చేసుకొనవలెను. ఇట్లు అప్పులు కొనసంగుటకు వివిధ కక్షములైన సహకార సంస్థలు, కర్మక సంస్థలు, స్థానిక సంఘాలు, ఫిరాయింపెలీలు, వీటన్నిటికితోడుగా ప్రభుత్వము తనవంతు సహాయం యొప్పకున్నాయి.

3. సాధారణంగా గృహనిర్మాణ ఏజన్సీలు అయిదు రకాలుగా విభజింపవచ్చు. మొదటిది ధనికులు తమంతట తామే ఇండ్లు కట్టుకొనుట. రెండవది వర్తక సంస్థలు తమ ధనాన్ని పెట్టుబడిపెట్టి ఇండ్లను అద్దెలకు వసతుకట్టుకొనుట. మూడవది యొక్కటిగా పనివార్ని నియమించు పెద్దకంపెనీలు, ఇళ్లను తమ పనివారికి కట్టించుట, ఇట్టి గృహాలకు తమ పనివారి జీతంలో మాటికి కొన్ని వంతులు అద్దెగా వసూలు చేస్తారు. నాల్గవది సాధారణ రాబడిగల వ్యక్తులు కొందరు చేరి సహకార సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం నుండి అప్పురూపంగా ధనాన్ని సేకరించి కావలసినరీతి కాలనీలను నిర్మించుట. అయిదవది ప్రభుత్వంగాని, స్థానిక సంస్థలుగాని తమ సిబ్బందికి గృహవసతి ఏర్పాటుచేయుట.

4. మొదటి రకంఏజన్సీ ప్రభుత్వ సహాయం అక్కరలేకనే వారి ఇండ్లు వారు కట్టుకొనెదరు. రెండవ జాతి యందు లాభాపేక్ష నిమిత్తం కలియున్నది. అన్ని విధాల సాధారణ మధ్య తరగతి ప్రజకు తోడ్పడేది సహకార సంస్థలే. ఇందులో లాభాపేక్ష ప్రధానాశయం కాదు. పర్యవిధాలా పంచు సభ్యులకు వసతిని ఏర్పాటుచేసే దీర్ఘకాల వాయిదాలపై అప్పు లొసగి తమ సహాయ మొనర్చును. ఈ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం సహకార సంఘాల జ్యోతిగా చాలాసహాయం చేయుచున్నది. 1947 సంవత్సరం జాబాపు రెండు సందల శేంబాలలో కాలనీలను నిర్మించుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పటికున్న గృహనిర్మాణ సహకార సంఘాల సభ్యులు డబ్బును పంచుకులో అప్పతీసుకొని స్వంతముగా ఇండ్లు కట్టుకొను పద్ధతిపై ఏర్పాటు చేయబడినవి. కాని కొత్తరకాలైన గృహనిర్మాణసంఘాలు త్వరితగతిని యిండ్లు పూర్తిచేసి అందుబాటులో నుంచుటకై చాలా ఏర్పాట్లు గావింపబడినవి. ఈ సంఘాలు స్థలములను కొని యిండ్లుకట్టి సభ్యులకు, అద్దె చెల్లించుట మూలంగా ఇట్లు నిర్మయించు పద్ధతిమీద అద్దెకు ఇచ్చును. ఇంటికను ధనమంతయు తీర్చువరకు ఇట్లుమాత్రం పంపకపోరిట నుండును. మరియొక రకము, కో-ఆపరేటివు టెనుమెంట్ అని పిలువబడును. ఇది సభ్యులకు ఇండ్లు కట్టుకొనుటకు డబ్బు అప్పు యివ్వడము, సభ్యుల తరఫున ఇండ్లను కట్టడమేగాక, పురపాలక సంఘాలు యేర్పాటుచేయు వసతులన్నిటిని ఏర్పాటుచేయును.

5. గడచిన సెలాఖరున, పలువిధగృహనిర్మాణ సహకార సంస్థలు 298 స్థా, కో-ఆపరేటివు టెనుమెంట్సు రెండున్ను గలవు. జూన్ 1947-న 7,500 మెంబర్లతోను రెండు లక్షల పెయిడ్ అప్ షేరుధనము కలిగియుండెను. ఇప్పుడు 24,800 మెంబర్లతో 141 లక్షల పెయిడ్ అప్ షేరుధనము కలిగియున్నవి. ఈ సహకారసంస్థలకు దీర్ఘకాలపు అప్పులను ప్రభుత్వం యిచ్చుచున్నది. సంవత్సరమునకు పలనీన మొత్తం కేటాయించి అప్పులను బట్వాడా చేయుటకు వీలుగా రిజిస్ట్రారు స్వాధీనమందుంచబడును. గడచినఆయిదేండ్లలోగా జాబాపు 283 లక్షల అప్పుద్వారా ప్రభుత్వం ఖర్చుపెట్టినది. 52-53 బడ్జెట్టులో గూడా 80 లక్షల మొత్తం కేటాయించడానికి వీలు కలుగజేయబడింది. ఇంతవరకు ప్రభుత్వ సహాయంతో 5,825 ఇండ్లు కట్టబడినవి. మరొక రెండువేల యిండ్లు త్వరలోనే పూర్తికానున్నవి. అన్ని పదుపాయాలతోను పరిశీలిత పొదుపు పథకం పద్ధతులపై అడయారు, అయినవరము కాలనీల పుచ్చాసులోను అట్టి కాలనీలే కోయంబత్తూరు, తంజావూరు, యింకా యితర పెద్దనగరాలలోను నిర్మించబడినవి. గృహనిర్మాణ సమస్య పరిష్కారానికి ఒక్క సహకారసంస్థ మాత్రం చాలదు. ఇతర ఏజన్సీలు ఉన్నప్పటికీ, మధ్యతరగతులను తొలగించుకొని స్వయం సహాయంతోను పరస్పర సహకారంతోను కార్యం నెరవేర్చుటకు పెద్దకు సహకార సంస్థలే ఉద్యోగకరములని ప్రభుత్వం నిశ్చయించుకొని ఈ సంస్థలకు కావలసినన్ని పదుపాయములు చేయుచున్నది. ఇరవై సంవత్సరాలు జాయిజాలుగల మొత్తం అప్పు గా యి వ్యక్తి, యిండ్లకు గాను క్షేత్రాలు స్వాధీన పరచుకోవడానికిగాను అధికారులను నియమించడం, సంక్షేమ సక్రమంగా పడుపుటకు కావలసిన సిబ్బందిని, ఇంజనీర్లను ఉచితంగాను స్వల్ప ఖర్చుపైనను సంఘాలకు ఇవ్వడం, ఇండ్లు కట్టుటకు కావలసిన వస్తు సామగ్రిని అందించడం మూలంగా ప్రభుత్వం సహాయ మొనర్చుతున్నది.

6. పల్లె ప్రాంతాలకు సూడా స్థీములను తయారుచేసి వలశై సంఘాలను ఏర్పాటు చేయబడినవి. ఇందుకుగాను యీ సంవత్సరపు బడ్జెట్టులో పది హేనులక్షలు కేటాయించబడింది. ప్రజలసహకార సంఘాలు తమ సభ్యులకు ఇండ్లు కట్టుకొనుటకు సలహాలు యివ్వడం, కర్మక సంఘాలు, ఫిరాయింపెలీలు, వీటన్నిటికితోడుగా ప్రభుత్వము తనవంతు సహాయం యొప్పకున్నాయి.

7. ఇదిగాక స్థానిక సంస్థలుగూడా తమరీతి యీ సమస్యా పరిష్కారానికి తోడ్పడుచున్నవి. మద్రాసు కార్పొరేషనువారు 80 లక్షలు ఖర్చుపెట్టి రెండువేల కుటుంబములకు వీలుగా అన్ని వసతులతోను రెండువేల ఇండ్లు కాలనీల రూపంగా కట్టియున్నారు. నగరంలో వివిధ ప్రాంతాల్లోను సాధారణ మధ్యతరగతి కనువగునట్లు యీ కాలనీలు నిర్మించబడినవి. వీటన్నిటికిన్ని కార్పొరేషనుకు అప్పురూపంగా ప్రభుత్వం సహాయం చేసింది. నగరంలో పలుచోట్లనుండు గుడిసెలు, ఏలాటి పదుపాయాలు లేక కుళ్ళుగా నుండుటకు వీలులేకుండా యేర్పడియున్నవి. ఈ మురికివాడలకు వలసిన సౌకర్యాలు కలిగించుటకు కార్పొరేషనువారు పదిహేను లక్షలు అప్పురూపంగా తీసి సౌకర్యాలను, పరిశుభ్రత తదితరావసరములను మనసు నందుంచుకొని జాబాపు రకి ప్లేస్సులో ఏర్పాటు చేసియున్నారు. ఈ సౌకర్యము కలిగించుటకుగాను కొన్ని కుటుంబాలు విధిగా స్థలము మార్చవలసి వచ్చును. అట్టివారి సహాయార్థము 136 ఇండ్లుకట్టి వారికి చ్చుటగాక మరొక పాతిక ఎకరాలు అక్వయిరు చేయుటకుగూడా ప్రయత్నం చేయుచున్నారు. కొంత కష్టియున్న పనివారికి ఇండ్ల స్థలాలు మాత్రం కల్పించి అన్ని వసతులు కల్పించి ఇచ్చుచున్నారు. దానిపై గృహనిర్మాణానికి వనివారికి ఉత్సాహం కారణంగా ఉంటవి.

8. నీటి ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు జాబాపు 14 స్కీములు తయారు చేసింది. ఇంతజాబా 48 కుటుంబాలకనువగునట్లు ఒక స్కీము మట్టుకు పూర్తి చేయబడింది. మిగతా స్కీములకు కొంత ప్రభుత్వ సహాయమున్ను కొంత ట్రస్టు ధనమున్ను కావలసియున్నవి. తక్కిన స్కీములుగూడా త్వరలో పూర్తి అగుచుటకున్ను, మురికివాడలను మార్చి పరిశుద్ధకాలనీలుగ ఏర్పరుచుటకున్ను ప్రయత్నాలు జరుగుచున్నవి.

9. హరిజనులు చాలమంది యిండ్లు కట్టుకొనుటకు స్థలములు లేకను, కట్టుకొనను హీనపరిస్థితిలో నున్నారు. ప్రభుత్వం ఇది గుర్తించి తమ స్వాధీనంలో ఉన్న భూములను నివాసస్థలంగా మార్చి కుటుంబానికి అయిదు సెంట్ల భూమిని ఉచితంగా ఇచ్చుచున్నారు. ప్రభుత్వము తన స్వాధీనమందు భూములు లేని ప్రదేశాలలో స్వంతిదాయలనుండి స్వాధీనపరచుకొని ఇచ్చుచున్నది. ఇంతేకదనుక తమ స్వాధీనమందుండు భూములనుండి 49,208 ఇంటి స్థలాలు ఉచితంగా పంపిణీ కివ్వబడినవి. 46,000 ఇంటి స్థలాలు 34 లక్షలకుపైగా ఖర్చుపెట్టి ప్రభుత్వం అక్వయిరుచేసి ఇచ్చినది. మరికొన్ని పోట్ల కొన్ని కాలనీలుకట్టుటకు ఉచితంగా స్థలాన్ని మాత్రంగాక, ఇంటికి 125/-రు. తో ప్రత్యేక పథకం యంగూడా చేసింది.

10. గృహనిర్మాణావశ్యకతను బాగాగుర్తించి ప్లానింగు కమిషనరు మూడు విధములైన కార్యక్రమాలను నిర్ధారణచేసినది. సంవత్సరానికి 25,000 ఇండ్లు పారిశ్రామికులకు కట్టి ఇచ్చుటకు మంచి వసతులుగల స్థలాలను, కాలనీలను ప్రత్యేకించి, తక్కువ తరగతి సహాయోగపడు ఇండ్లను కట్టుటకుగాను సహకార సంస్థలకు అప్పులనిచ్చుట పల్లె ప్రాంతాల్లో ఇప్పుడుండు అపరిశుభ్ర ప్రదేశాలు మరలి అన్ని సదుపాయాలు కలిగియుండు ప్రదేశాలలో బౌను ప్లానింగ్ పద్ధతులపై కాలనీలను నిర్మించుట ఇందుకుగాను మన రాష్ట్ర పంచవర్ష ప్రణాళికలో మూడుకోట్ల ధనము కేటాయించబడింది.

(ఆల్ ఇండియా రేడియో)



I. R. P. Radios

అందమైనవి.
ఎక్కువకాలం మన్నునవి.
తక్కువ ధరగలవి.

తెలంగాణా అంతటా డీలర్లు కావలెను.

వివరములకు:
సోల్ డిస్ట్రిబ్యూటర్సు:— విజయ & కంపెనీ, బొమ్మంపెట్టు.



ఆమెకు తెలుసును!

ఆమె చాలా చురుకైనది. సాయంత్రం అలసిపోయి యింటికి చేరిన భర్తకు కేవ దీర్చి ఉల్లాసవంతంగా చెయ్యడం ఎలాగో ఆమెకు తెలుసు. ఆగదు దుస్తులు మార్చుకొనే లోపుగా, ఒక గ్లాసు "టీ" ఆతనికి అందిస్తుంది.

"చూడండి! మంచు 'టీ' త్రాగండి; లేకపోతే చల్లారి పోతుంది," అని ప్రేమతో, అనురాగంతో అడ్డాపిస్తుంది.

భర్తకు నచ్చేటి విధంగా "టీ" తయారు చెయ్యడం ఆమెకు తెలుసు. అందరు ఆదర్శవంతమైన గృహిణులవలెనే, ఆమెకు కూడా—పరిశ్రమ, పాలు, ఏ పొర్లలో కలపాలో, చేడి ఎంత ఉండాలో, సరిగా తెలుసు.

చాలా సులభంగా, తక్కువ వ్యవధిలో, క్రమ తేకుండా తయారుచేయగల పానీయం "టీ" అని కూడ చెప్పాలా!

"మంచి 'టీ' ఒక కప్పు ఎలాగ తయారు చేయుట" అనే పుస్తకం (బొమ్మంతో సహా) ఉచితంగా అడిగినవారికి పంపబడుతుంది. ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి; సెంట్రల్ టీ బోర్డ్, 27 & 29 బ్రేబోర్న్ రోడ్డు, కలకత్తా.

మంత్ర శక్తి నిచ్చే పానీయం
"టీ" త్రాగండి

సెంట్రల్ "టీ" బోర్డువారిచ్చు ప్రచురింపబడినది.